



# అబ్బో.. కుక్కలు

## జనాలనే కాదు.. వాహనాలను వదలట్లేదు

శునకాల నుంచి ప్రజలకే కాదు వాహనాలకు కూడా రక్షణ లేకుండా పోయింది. 24 డివిజన్ మట్టేవాడలోని శ్రీ కనకదుర్గమ్మ దేవాలయం వీధిలో ఇంటి ముందు నైట్ పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం సీటును కొరికి నుగ్గునుగ్గు చేశాయి. దీంతో ఇంటిముందు వాహనం పార్క్ చేసేందుకు కూడా భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి కుక్కలనుంచి జనాలకు, వాహనాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. – వరంగల్ వాయిస్, కాశిబుగ్గ



# మంత్రి కోమటిరెడ్డిని కలిసిన కడియం

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బుధవారం సచివాలయంలో స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ముఖ్యమైన ఆర్అండ్బీ రోడ్ల నిర్మాణం, నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అవసరమైన మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

# రోడ్డు ప్రమాదంలో చిన్నారులకు గాయాలు

## ప్రాణాపాయ స్థితిలో ఆరేల్ల బాలిక
## పాఠశాలకు వెల్తుండగా ప్రమాదం





**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తండ్రులకు టాటా చెప్పి పాఠశాలకు బయలు దేరిన అక్క చెల్లెలిని కారు వేగంగా దూసుకొచ్చి ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన సందు సురేష్–సునిత దంపతుల పెద్ద కూతురు జ్ఞాత్విక, చిన్న కూతురు చారులిక బుధవారం ఉదయం తమ తల్లి తండ్రులకు టాటా చెప్పి ఇంటినుంచి నడుచుకుంటూ పాఠశాలకు బయలు దేరిన కొన్ని క్షణాల్లోనే వేగంగా దూసుకొచ్చిన కారు రహదారి పక్కనున్న రెండు ద్విచక్ర వాహనాలతోపాటు పక్కనే ఉన్న అక్కాచెల్లెలను ఢీకొట్టింది. ఈ ఘటనలో అక్క ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకోగా ఆరు సంవత్సరాల చెల్లి తీవ్రంగా గాయపడింది. తీవ్రంగా గాయపడిన చారులికను గ్రామస్తులు హుటా హుటిన మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో బాలికను చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం తరలించారు. గ్రామంలో వరుసగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడంతో ఆగ్రహించిన స్థానికులు రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అయింది. అక్కడికి చేరుకున్న పోలీసులు నిరసన విరమించాలని కోరినప్పటికీ స్థానికులు ససేమిరా అనడంతో స్వల్ప తోపులాట చోటుచేసుకుంది.

# పేదలకు ఉచిత వైద్యం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు. బుధవారం భూపాలపల్లి పట్టణంలోని కేకేఎంఎస్ ప్రసాద్ హాస్పిటల్ లో ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్, అమృత వర్షిని ఫౌండేషన్ భూపాలపల్లి వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత పేద ప్రజలు పట్టణాలకు వెళ్లి ఖరీదైన వైద్యం చేయించుకోలేని వారికి ఈ హెల్త్ క్యాంపులతో ఎంతో మేలు జరుగుతుందన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం ఈ శిబిరంలో డాక్టర్లు వందలాది మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

# మార్కెట్ కార్యదర్శిగా నిర్మల బాధ్యతల స్వీకరణ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా పోలెపాక నిర్మల నియమితులయ్యారు. ఈ మేరకు మార్కెట్ శాఖ సెలెక్షన్ గ్రేడ్ సెక్రటరీ లక్ష్మీబాయి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన సంగయ్య ఏప్రిల్ 30న పదవీ విరమణ పొందారు. ఆ స్థానంలో ఇంచార్జి కార్యదర్శిగా జమ్మికుంట మార్కెట్ కార్యదర్శి గుగులోతు రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. తాజాగా ఆస్థానంలో పూర్తిస్థాయి హోదాలో పోలెపాక నిర్మలను నియమిస్తూ మార్కెటింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వ్యవసాయ మార్కెకు వచ్చిన అమె బాధ్యతలు స్వీకరించారు.

# విమాన టికెట్స్ ఇప్పిస్తానంటూ మోసం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఫ్లైట్ టికెట్స్ ఇప్పిస్తానంటూ పలు కన్సల్టెన్సీలకు తెలుపుతూ ఫ్లైట్ టికెట్స్ బుక్ చేసి డబ్బులు తీసుకుని తర్వాత వాటిని క్యాన్సిల్ చేసుకుని అట్టి డబ్బులు రిఫండ్ చేసుకునే మోసగాడిని బుధవారం హనుమకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. హనుమకొండ ఇన్స్పెక్టర్ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ ఎన్టీఆర్ జిల్లాకు చెందిన మాడు సాయి తేజ బీటెక్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ మధ్యలోనే నిలిపివేసి చెన్నైలోని ఎయిర్ పోర్ట్ లో క్యాబిన్ క్రూలో వర్క్ చేశారు. అయితే ఎయిర్ పోర్టులో పని చేసే వారికి టికెట్స్ లో 20శాతం రాయితీ ఉంటుందని గ్రహించిన సాయి తేజ పలు కన్సల్టెన్సీలకు ఫోన్ చేసి బయటి రేటు కంటే తక్కువకు ఫ్లైట్ టికెట్స్ బుక్ చేసి ఇస్తానని నమ్మబలికి మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు వచ్చిన ఫిర్యాదుతో సాయి తేజను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. ఇతనిపై సుబేదారిలో, సూర్యరావుపేట ఎన్టీఆర్ కృష్ణ జిల్లాలో పలు కేసులు నమోదు అయ్యాయని హనుమకొండ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# రేపు నీటి సరఫరా బంద్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** హనుమకొండ పరిధి ఎన్ జీ ఓస్ కాలనీ వద్ద మిషన్ భగీరథకు చెందిన వాల్వ్ దెబ్బతిన్న క్రమంలో మరమత్తు పనులు కొనసాగుతున్నందున గురువారం ఒక రోజు నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు బల్దియా ఈఈ రాజయ్య నేడోక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ పరిధిలోని బాలసముద్రం, శ్రీనివాస కాలనీ, అడ్వకేట్స్ కాలనీ ప్రాంతాల్లో గురువారం నీటి సరఫరా జరగదని ప్రజలు గమనించాలని ఈఈ కోరారు.

# 15 మంది ఐపీఎస్‌ల బదిలీ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** తెలంగాణలో భారీగా ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీగా మహేష్ భగవత్, హోంగార్డ్స్ అడిషనల్ డీజీగా స్వాతి లక్రా, టీజీఎస్పీ బెటాలియన్ అడిషనల్ డీజీగా సంజయ్ కుమార్ జైన్, గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీగా స్టీఫెన్ రవీంద్ర, రాచకొండ కమిషనర్ గా సుధీర్ బాబు, ఏసీబీ డైరెక్టర్ గా తరుణ్ జోషి, మల్టీ జోన్ 1 ఐజిగా చంద్రశేఖర్ రెడ్డి, రైల్వే, రోడ్ సేఫ్టీ ఐజీగా రమేష్ నాయుడు, మల్టీజోన్ 2 ఐజీగా సత్యనారాయణ, హైదరాబాద్ సీఆర్ హెడ్ క్వాటర్ డీసీపీగా రక్షితమూర్తి తో పాటు మెదక్ ఎస్పీగా డి.ఉదయ్ కుమార్ రెడ్డి, వనపర్తి ఎస్పీగా గిరిధర్, ఈస్ట్ జోన్ డీసీపీగా బాలస్వామి, సౌత్ వెస్ట్ జోన్ డీసీపీగా చంద్రమోహన్ లను బదిలీ చేశారు.